**తేదీ: 4-May-2026**

# పత్రికా సమావేశం – ఆహ్వానం

**విషయం:** 22A భూ బాధితుల సమస్యలపైన పోరాటానికి "ఆస్తి హక్కుల కేంద్రం" ఏర్పాటు చేస్తున్న సందర్భంగా విలేకరుల సమావేశం.

మీడియా మిత్రులారా,
మన తిరుపతిలో 22A (నిషేధిత భూముల జాబితా) వల్ల ఎందరో సామాన్యులు తీవ్రంగా నష్టపోయారు. కేవలం తిరుపతి పరిసర ప్రాంతాల్లోనే దాదాపు లక్ష మందికి పైగా 22A బాధితులు ఉన్నారు. తమ జీవితకాల కష్టార్జితంతో కొనుక్కున్న ఆస్తులు ఈ జాబితాలో చేరడంతో అనేక కుటుంబాలు ఎన్నో విషాదకరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి.

**ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం:**

- **బాధితుల ఆవేదన:** కొందరు బాధితులను మీ ముందుకు తీసుకువచ్చి, వారి దీనస్థితిని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడం.
- **ప్రజా ఉద్యమం:** ఈ సమస్యను వెంటనే పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఒక బలమైన "ప్రజా ఉద్యమాన్ని" నిర్మించడం.
- **ప్రకటన:** బాధితుల పక్షాన పోరాడేందుకు, ఆస్తి హక్కుల పరిరక్షణ కోసం తిరుపతిలో **"ఆస్తి హక్కుల కేంద్రం"** ఏర్పాటును రేపు అధికారికంగా ప్రకటించడం.

**విలేకరుల సమావేశం వివరాలు:**

- **తేదీ:** ఉ. 11 గంటలకు, 5 మే, 2026 (మంగళవారం)
- **వేదిక:** తిరుపతి ప్రెస్ క్లబ్, తిరుపతి

బాధితులకు న్యాయం జరిగేలా మేము చేస్తున్న ఈ పోరాటానికి మీ వంతు సహకారం అందించి, మీ దినపత్రికల ద్వారా, ఛానెల్ల ద్వారా ఈ సమస్యను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము.

**ఇట్లు,**
ఏ బి వెంకటేశ్వర రావు
నలమోతు చక్రవర్తి
బాబు సింగిరి
ఎన్. పి. సురేష్
**సెంటర్ ఫర్ లిబర్టీ**